పాతకాలపు తాతభావాల రోతరాతల పాలిటి ప్రళయ కాలరుద్ర

శ్రీ

ఆరుద్ర

ప్రశ్న: సాహిత్యం అంటే ఏమిటి?

సమా: హితం కోరేది సాహిత్యం. సమాజ హితం కోరేది అది.

ప్రశ్న: ఒక్కొకప్పుడు హితంకోరేది ప్రియంకాదు, అటువంటి సాహిత్యం సదా కాలాలపాటు ఎట్లా వుంటుంది?

సమా: స్నేహితులు ఒక్కొకప్పుడు అప్రియంగానే వుంటారు. అలాగే సాహిత్యం కూడాను అయితేదానికి పిరికితనం ఉండదు. కాని అ చెప్పబడే సాహిత్యం ఆరోగ్యవంతంగా ఉండాలి. సాహిత్యానికే కాదు దేనికైనా మితం వుంది. ఉడుకుమోతుతనంతో కాక ఉద్రేకంతో వ్రాస్తే ఏదైనా బాగుంటుంది. కూచిమంచి తిమ్మన, అడిదం సూరకవి వంటివారు తిట్టుకవిత్వం చెప్పారు అయితే వారు సత్కవులు. అందుకే వారిది తిట్టు కవిత్వమైనా గొప్పగా వుంది. పోలే పెద్ది వెంకట్రాయుడు అనే కవి తిట్టుదండకం చెప్పాడు. ఆకాలంలో దీనికి ఇమిటేషన్ శతకాలు కొన్ని డజన్లు వచ్చినా ఏవీ నిలవలేదు.

ప్రశ్న: ఆధునిక విజ్ఞానశాస్త్రం సాహిత్యంపై ఎటువంటి ప్రభావాన్ని కలుగజేసింది?

సమా: సాంకేతిక శాస్త్ర పురోభివృద్ధితో కవిత్వ తత్వం కూడామారిపోయింది. మారిస్ చెప్పినట్లు సమాజంలో పరికరాల మట్టి పొయ్యిటి మారుతుంది, నారబట్టలమంచి ప్లాస్టిక్ బట్టల వరకు సమాజం వేరు. అచ్చుయంత్రం అందుబాటులోకి వచ్చే వరకి కవిత్వం అందరికీ అందింది. ఈ నగరకత సమాజంలో వేగాన్ని పెంచింది. అదే కవిత్వంలోకి కూడా వచ్చింది. సంభాషణ శైలికి దగ్గరలో మహాకవిత్వం ఎప్పుడూ వుంటుంది అందుకే నన్నయ, తిక్కన, పింగళసూరన్న గారి కవిత్వం మహాకవిత్వం మధ్యలో భట్టుమూర్తిగారి శ్లేషకవిత్వంతో మహాకవిత్వం ప్రజలకు దూరమైంది.

క్రిస్టఫర్ కాడ్‌వెల్ ఈప్లాస్టిక్ నాగరకతలో కవిత్వంకన్న నవల ప్రజలకు సన్నిహితంగా వుంటుందన్నాడు కాని సంఘటితకు ఒక్క కవిత్వానికే వుంది ఎందుకంటే ప్రపంచం సాంకేతికంగాచాలా మారిపోయింది. రష్యాలో కావ్యగానానికి వచ్చినంత మంది శ్రోతలు రాజకీయ సభలకు కూడా అంతపోరేమో..!

తరువాత పద్యపఠనంలో అనేక మెళుకువలు వచ్చాయి. చెళ్ళపిళ్ళవారు పద్యపఠనంలో కొత్త బాణీలు తయారు చేశారు. ఆ ఫ్యాషన్‌లో చదివేవారు ఇప్పటికీ కొందరు మిగిలారు. అలాగే తెలుగులోనే కాకుండా డైలాగ్ థామస్ తన పద్యాలే కాకుండా ఇతర కవులవి కూడా చాలా నేర్పుతో చదివేవాడు. ఒక్కొక్కప్పుడు కవిత్వం ఎవరికి వారు చదువుకున్నప్పుడు కన్న విన్నపుడు చాలా ఎఫెక్టివ్‌గా వుంటుంది.

రెండేళ్ళకిందట కేరళలో అఖిలభారత రచయితల సమావేశం జరిగింది. అక్కడికి మైకెల్‌లుకొషి అనే రష్యన్ కవి వచ్చాడు, ఆయన తనభాషలో చదివాడు భాష తెలియకపోయినా అందరూ ఆ పద్యాలు అర్థం చేసుకున్నట్లున్నారు. ఆ సభలో నేను తెలుగుపద్యం చదివాను. ఆయనకు అది బోధపడింది నన్ను అభినందించి తనపుస్తకాలు కొన్ని నాకుఇచ్చాడు. అంటే హృదయానికి చెప్పడానికి కవిత్వంలో కొంతలయ తూకం, తూలు. గతి అవసరమవుతాయన్న మాట.

ప్రశ్న: ప్రస్తుతం వస్తున్న కవిత్వంలో అస్పష్టత ఎక్కువగా వుంటున్నదన్న అభియోగంపైన మీరేమంటారు?

సమా: నగరానికి పల్లెటూరికి వున్నంత వ్యత్యాసంవుంది సామాన్య పాఠులకు సాహితీ పరులకు. ఉదాహరణకు వా ఇరవైయేళ్ళ కిందటి కవిత్వం ఇప్పుడిప్పుడు జనం అనుభవాలకు దగ్గరగా వుంది నేను నగర కవిత్వంలో ఆంధ్రలో ఆధునిక నగరం లేదు. అందుచేత సామాన్యుని జీవితానికి అందుబాటులో లేదని అప్పట్లో తెలిసింది. మనకు హైదరాబాద్ రాజధాని అయిన తరువాత తెలుగువాళ్ళు రెండు మూడేళ్ళు జీవించడం మొదలు పెట్టిన తరువాత తెలుగు జీవితంలోమలుపు వచ్చింది అప్పటి వరకు నగరాన్నే నాయికగా చేసుకోవలసి వచ్చింది బాల గంగాధర తిలక్ రాజధానితో సంబంధం వున్న కవులంతా కనీసం చుట్టపుచూపుగా వచ్చే కవులంతా ఇలా నాగరికమైన కవిత్వం వ్రాస్తున్నారు, నగరం చూడని గ్రామీణునికి బోధపడకపోయినా భాష అర్థం కాకపోయినా దానిలోని బాధ మటుక్కు తెలిసే వుంటుంది. తెలియని వానికి కూడా జీవిత పరమార్థం బోధపరచాలనే వాదం వున్నదిగాని కవిత్వం ఒక విజ్ఞాన సర్వస్వం కాదుగదా!

తన జీవితం అందరిసొత్తు అయిననాడు కవిత్వం అందరిసొత్తు అవుతుంది. నలుగురికి బోధపరడం కోసం తాము జీవించని సమాజంమీద వ్రాయమంటే అందులో చిత్తశుద్ధి లోపిస్తుంది. అందుకే పఠాభి ఇరవై అయిదు సంవత్సరాల క్రితం వసంత కాలంమీద వ్రాశాడు. ఆనాడు పత్రికలన్నీ వసంతోత్సవంమీద కవిత్వం వ్రాయించాయి. నిజానికి నగరములో వసంతఋతువంటూ వున్నదా..?

ప్రశ్న: ఏమైనా ఎవరికీ అర్థం కాకుండా వ్రాస్తే అంత గొప్ప కవిత్వం వ్రాసినట్లుగా భావిస్తూ అస్పష్టత పెంపుతున్నారు, కవిత్వంలో. అది పాషనయిందంటాను. ఏమంటారు?

సమా: ఒక విధమైన కాంప్లెక్సు ఉన్న వాళ్ళు అలా వ్రాస్తారు. సర్కస్ చూస్తున్నంతసేపు చప్పట్లు కొడతాం. తరువాత మానివేస్తాం. ఈ కవిత్వం కూడా అంతే ఈ నవీన కవిత్వం ప్రజలకు అర్థంకానంత జటిలమైందనుకుంటాను దానికి బాధ్యత కొంత కవిమీదా వుంది కొంత పాఠకుని మీద కూడావుంది టి. యస్. ఇలియట్ ఇరవై అయిదేళ్ళక్రితం "వేస్ట్‌లాండు" వ్రాశాడు అందరూ అందులో అబ్స్క్యూరిటీ వున్నదన్నారు. నేటికి కొందరు అదిచాలాపాతకాలపు కవిత్వం అంటున్నారు. దీనికి కొంత వరకు వాడే భాష కారణం కొత్త భావాన్ని సమకాలీనమైన భాషలో చెప్పినపుడు అధునికత వస్తుంది ఉదాహరణగా మనుచరిత్రలో ఒక పద్యాన్ని చెప్పవచ్చు "తెరకులోనన్న తఃగేటిజూపు..." అన్న పద్యంలోవున్న భావాన్ని "జేబులోవున్న మనీపర్సు" అనే పోకడలో చెప్పవలసి వస్తుంది. ఇలా చెబితే నవ్వురావచ్చును. సీరియస్‌నెస్‌ను చెడగొట్టవచ్చును, ఇదిభాష వలన వచ్చింది. అంటే భావానికితగినభాష ఉండాలి, పఠాభి "ఓ భోగందానా నీవు సంఘానికి ఒక వేస్టుపేపర్ బాస్కెట్‌వు.." అనే సరికి ముందు నవ్వువచ్చింది. అర్థమయ్యేసరికి బాధ కలుగుతుంది.

ప్రశ్న: "ఎట్లాగో వ్రాస్తాము, అది ముందుకాలంలో అర్థమవుతుంది" అని మీరు చెప్పినదానికి అర్థం, కాని సాహిత్య ప్రయోజనం అదికాదుగదా?

సమా: కాదు అట్లాకాదు. ఉదాహరణకు కళాపూర్ణోదయంకు కట్టమంచివారు అర్థం చెప్పేవరకు ఎవరికీ అర్థం కాకుండా పోయింది, ఎందుకంటే నవల వ్రాయకూడని కాలంలో అటువంటి నవల వ్రాశాడు అంటే క్రాంత దర్శనం చేసే వాడెప్పుడు వెంటనే ఎవరికీ అర్థంకాడు, కవిది ఎప్పుడూ ముందుచూపు జనం అంత ముందుకు పోయిన నాడు దాని ప్రయోజనం వుంటుంది. అస్పష్టత క్లిష్టత అన్నది సహజమా అసహజమా అన్నది చూడాలి. కొందరు పనికట్టుకుని "పాషాణపాకం"లో వ్రాస్తారు. ఆ పాకం అవసరమైనపుడు వ్రాయవచ్చును గదా..! కాని కొందరుఅట్లా వ్రాస్తేనే కవిత్వమనుకుని వ్రాస్తారు, హాడలు కొట్టే కవిత్వం అటువంటి పాకం ఎందుకు? ఈ మనస్తత్వం పక్కవాడికన్న ఒక బెత్తెడైనా ఎక్కువగా వుండాలనుకోవడమే

ప్రశ్న: "అస్పష్టత-క్లిష్టత" అన్నారు. అస్పష్టత క్లిష్టతకదా?

సమా: అస్పష్టత భావానికి సంబంధించినది, క్లిష్టత శైలికి సంబంధించినది అస్పష్టత పాఠకునిలో వుంటుంది లొటరిక్ అనే ఒక ఫ్రెంచి చిత్రకారుడు ఒక చిత్రం వేశాడు అది స్త్రీ నగ్న చిత్రం ఆ చిత్రం చూసి ఒక స్త్రీ ఆగ్రహితురాలైంది. "ఎందుకు నగ్నంగా గుడ్డలు విప్పుకుంటున్నట్లు చిత్రించావు"? అని ప్రశ్నించింది వెంటనే ఆ చిత్రకారుడు "కాదు. గుడ్డలు కట్టుకుంటున్నది" అన్నాడు బూతు అన్నది చిత్రంలో లేదు, మనస్సులో వుంది శిల్పి. కవి, చిత్రకారుడు వారి వారి రచనలకు వినియోగించిన సమయాన్ని అయినా పాఠకుడుఅర్థం చేసుకునేందుకు వినియోగించాలి, సైకోఎనలిస్టు పిచ్చివాడుకానంతవరకుఅర్థంచెబుతాడు. ఇంతకూ-ఆలోచిస్తే అర్థంకానిది ఏదీ లేదు,.

అర్థంకాకపోవడం అనేదానికి మరో ఉదాహరణ ఇద్దరు అణుశాస్త్రజ్ఞులు వాళ్ళశాస్త్ర చర్చ జరుపుకుంటున్నారు. బాగా చదువుకున్నవాళ్ళకు కూడా ఆ చర్చ అర్థంగాదు అట్లాగే ఇద్దరు సాహితీవేత్తలు మాట్లాడుకుంటున్నపుడు ఆ సంభాషణ విషయం, భాష ఎవరికీ అర్థంకాదు. ఆధునిక కవి ఆధునిక జీవితంతో మాట్లాడుకుంటాడు. ఆ సంభాషణ అందరికీ బోధ పడకపోవచ్చును. అంత మాత్రాన ఆ సంభాషణ అనవసరమనడం సమంజసంకాదు,

ప్రశ్న: మీరంటున్నది కవులు సమున్నతమైన వెండికొండల శిఖరాలపైననే మాట్లాడుకుంటారన్నట్లు వుంది. ఆ స్థాయికి అందరు ఎట్లా రాగలరు?

సమా: కవి వ్రాసేదంతా అంతరంగికం. ఒక్కొకప్పుడు చాలా అంతరంగికం దిగినా నుదిగినా నుదివి నుండి భువికి అన్నట్లు వుండనక్కరలేదు ఆధునిక కవిత్వం అధునిక కవి ఒక విమానాశ్రయం వంటివాడు, లేక ఒక రాకెట్ స్టేషన్ వంటివాడు రాకెట్ బేస్‌ను వదలి వెళ్ళడం అందరికి కన్పిస్తుంది, కాని అర్థం కాకపోవచ్చును అధునిక కవి రైల్వే ప్లాట్‌ఫారంలాగానో లేక బస్‌స్టాండు లాగానో వుండాలంటే ఎట్లా? ఇది "స్పేస్‌ఏజ్"కదా? అనుగుణంగానే వుండాలి.కాలానుగుణ్యంగా కవిత్వ ప్రయోజనంలో కూడా మార్పులు వచ్చాయి. సంఘంలో సమిష్టిజీవనం వుంది సాహిత్యంలో చాలా ప్రయోజనాలు ఉన్నాయి, నవలలు నాటకాలు బాగా అర్థమవుతున్నాయి. కవిత్వం పచనం కావలసివుంది పూర్వపు కవిత్వం గడసానివేషాలు పగటివేషాలు మానింది. కవిత్వపు లాబరేటరీ ఎనాల్సిస్‌కు సన్మానసభలు కెళ్ళలో కవిత్వాన్ని తీసుకోము కనుక కవి సమయాలు అర్థంకాకపోతే కవిత్వం అర్థం కాదు.

ప్రశ్న: కవిసమయాలు అర్థం కావా లంటారు. మనపూర్వ కవుల జీవితాలుఏమి తెలుసని నేటి వరకు రామాయణాదికావ్యాలు విశ్వజనీనతను సంపాదించుకున్నాయి?

సమా; ఏమైనా ఇవాళ కాళిదాసు,వాల్మీకి కొత్తపద్ధతుల్లోనే వ్రాస్తారు. ఈనాడువ్రాస్తే ఏ శ్రీశ్రీలాగానో వ్రాస్తారు. ఆనాటి ఉపమానాలు వారికాలం నాటివి, ఇవాళ వాల్మీకి గురజాడలా వ్రాస్తాడు.

ప్రశ్న: నేడు వచనానికి పద్యానికి తేడా లేకుండా పోతున్నది?

సమా: ఒక్కొక్క కవికి ఒక్కొక్క నియమం వుంటుంది కవికి ఎప్పుడూ Self descipline వుంటుంది భావకవిత్వం రోజుల్లోను అభ్యుదయ కవిత్వం వచ్చిన రోజుల్లోను కవిత్వాన్ని విశ్లేషించి చూస్తే రగడ భేదాలని తెలిసింది మొత్తం మీద 13.42,17,725 వృత్తాలున్నాయని తెలిసింది అయితే ఇప్పటి దాకా వాడే వృత్తాలు 300 కన్న మించిలేవు. అందులో 30 లేక 40 కన్నా ప్రసిద్ధిలో లేవు

సంస్కృతంలో లేనిఉత్పలమాలచంపకమాలలు తెలుగువాళ్ళు సృష్టించుకున్నారు. కనుక ఛందోనియమాలు లేవనుకోవడం పొరబాటు, ఎలా వ్రాసినా ఏదో ఛందస్సు వుంటుంది ఛందస్సును వదలివేస్తాననడం గాలి పీల్చననడమే. వాయు స్తంభన చేస్తానంటే శరీరంలో వాయువుంటుంది,

ప్రశ్న: మరి శ్రీశ్రీ ఛందస్సుల సర్వ పరిష్వంగం వదలుతానన్నాడు. ఆయన అనుయాయులు ఎంత వరకు ఛందస్సును వదిలారు?

సమా: పాతవాటిని వదలి కొత్తవాటిని ఏర్పరచుకున్నారు. ఉదాహరణకు గురజాడవారు ముత్యాలసరాలు అనిపేరు పెట్టిన ఛందస్సుపాతదే యక్షగానంలో వాటిని త్రిపుట రేకులు అని పిలిచేవారు. ఎన్ని కొత్త ఛందస్సులు పుట్టినా తెలిసినా కాలానికి అందకపోతే లాభంలేదు కొప్పరపు వెంకటరత్నం గారు వెండి, బంగారం వంటి వృత్తాలను సృష్టించారు. అయినా అవి ప్రచారం చెందలేదు, విశ్వనాథవారు మధ్యాక్కరలు వ్రాసినా గణ విధానంలో వ్రాసి మాత్రా ఛందస్సును వదిలారు

ప్రశ్న: ఇప్పుడు కవిత్వస్థాయి దిగజారి పోతున్నది ఏమంటారు?

సమా: సంఘంలో నీతినియమాలు దిగజారిపోతున్నపుడు కవిత్వంలో స్థాయి దిగజారిపోతుంది అయినా ఇది పతనం కాదు. కవి ఎప్పుడూ మడిగట్టుకోనవసరంలేదు, నైతిక సైనికునిలా కవి ప్రతిఘటించక పోతే పతనాన్ని ప్రోత్సహిస్తున్నాడనుకోనక్కరలేదు, చెడిపోయిన సంఘాన్ని కవిత్వంలో ప్రతిఫలింపచేయడం కవి పంతయితే దానిని బాగుపరచాలని నినాదం ఇయ్యవలసిన వాడు రాజకీయ నాయకుడు, అభ్యుదయ కవులు జెండాలు పట్టుకుని ఊరేగారు. దిగంబరకవులు నినాదాలుసైతం వినదలుచుకోలేదని చెవులు మూసుకుంటున్నారు. సాహిత్యటీ దుకాణాలు వదలి బయటకు రామంటున్నారు. ఢిల్లీ బొంబాయ్ వంటి నగరాల్లో "కాఫీ హవుస్ ఇన్‌టలెక్సు" అనిపున్నారు దిన పత్రికల వారలు వార పత్రికల వ్యాసాలతో ఈ మేధావులు ప్రపంచాన్నంతా విపులంగా చర్చిస్తారు వాళ్ళ చర్చ ఎప్పుడూ చర్యలలోకి అనువాదం కాదు. వీళ్ళని నిందించి కూడా లాభం లేదు అది రక్త స్వభావం దినం పెళ్ళి పోతున్న ప్రతి పెట్టీ బూర్జువా కార్మికసంఘాలలో చేరాడు. మన దిగంబర కవులు సాహిత్యపు పెట్టీ బూర్జువాలు.

ప్రశ్న: ఫ్రాయిడన్ సైకాలజీని బట్టి సాహిత్యాన్ని అనుసరించడం సమంజసమేనా?

సమా: ముప్పయిఏళ్ళ క్రితం జేమ్స్ జాయిస్ వర్జీనియా వుల్ఫ్ చైతన్య స్రవంతిని సాహిత్యంలోకి ప్రవేశపెట్టారు. ఆ రచనల ప్రభావం ఒక్క ఇంగ్లీషులోనే కాక ఇతర భాషలలో కూడా వుంది. మంచి రచనలు వచ్చాయి పాత్రరచనను పూర్తిగా అర్థంచేసుకోవడానికి రచయితకు సైకాలజీ పూర్తిగా తెలియకపోతే పాత్రను పూర్తిగా అర్థంచేసుకోవడం సాధ్యంకాదు. ప్రతి సైకాలజిస్టు మంచిరచయితకాకపోవచ్చును కాని ప్రతిరచయిత మంచి సైకాలజిస్టు రాచకొండ విశ్వనాథశాస్త్రి కథలు రాయడిపూడి కుడికన్నులో విశితంగా కనపడుతునే వుంటుంది, గురజాడవారి కన్యాశుల్కంలోని వ్యంగ్యాల్లో సైకాలజీ వుంది.

ప్రశ్న: సెక్సునుఆశ్రయించుకున్నఫ్రాయిడన్ సిద్ధాంతాలన్నీ సాహిత్యంలోకి వస్తే అవాంఛనీయ పరిణామాలు రావా?

సమా: సెక్సులేకపోతే మానవుడులేడు ఫ్రాయిడ్ సిద్ధాంతాలలోనే కాదు ఎవలాక్ హెల్లిస్ బేరిజు వేసిన విషయాల్లో మూగోల్డిన్‌బోరో వివరించినవి ఉన్నాయి. మన పుణ్యేతిహాసాల్లో ఉన్నంత సెక్సు వైవిధ్యం మరెక్కడా కనపడదు. ఉదాహరణకు మన దేవతలు ఋషులు అంతా విద్దూరపు కాముకులే. వాళ్ళ సెక్సు జీవితాలు మనకు పవిత్ర పారాయణ గ్రంథాలైనాయి రామాయణం రంకు,భారతం బొంకు అన్న సామెత ఊరకే పుట్టలేదు. రామాయణం అంతా విన్న తరువాత రాముడు సీతకు ఏమవుతాడు అన్న ప్రశ్న అర్థవంతమైనది బౌద్ధ రామాయణ కథ ప్రకారం రాముడూ సీతా అన్నా చెల్లెళ్ళు పితృకన్యకలను వివాహమాడే ఆచారం మన వైదికసంఘంలో వుంది. ఇంతకూ రామాయణంలో జనకుడు ఎవరి జనకుడో ఆలోచించవలసిన అవసరం వుంది. ఈజిప్టును పాలించిన ప్రాచీన ఫారో చక్రవర్తులు చెల్లెళ్ళను పెళ్ళి చేసుకునేవారు ఈడిపస్ కాంప్లెక్సుకు సరిపడే ఘట్టాలు కూడా మన పురాణాల్లో లేకపోలేదు, ప్రాచీన జీవితంలో లేనిది ఏ సమకాలిక శాస్త్రజ్ఞుడు తన థీసిస్‌లో పెట్టలేదు. ఫ్రాయిడ్ కూలంకష పరిశీలనతో తన సిద్ధాంతాలను రచించాడు. జీవితంలో ఉన్నంత మటుక్కు సాహిత్యంలో కూడా సెక్సు ప్రవేశిస్తుంది అమెరికా ఇంగ్లండులలో ఇప్పుడిప్పుడు ఏవేవో సెక్సు వాటిటి చట్ట సమ్మతమవుతున్నది టెనిన్ విలియంన్ నాటకాలు. ముఖ్యంగా Suddenly lost summer ఈ సెక్సువిభేదాన్ని చిత్రిస్తాయి అక్కడి జీవితంలో ఆ సమస్యలు ఉన్నాయి కనుక అవే ఆ సాహిత్యంలోకి వచ్చాయి, మన సాహిత్యంలో మన భక్తులంతా ప్రియురాళ్ళయిపోయి భగవంతుని పురుషోత్తమునిగా చిత్రించారు తమను తాము అర్పించుకున్నారు. మన పూర్వులది ఒక రకమైన సబ్లిమేషన్ పవిత్రమైన కళల్లో సెక్సు ప్రవేశించ కూడదంటే మన దేవాలయాలమీద బూతుబొమ్మల మిధున శిల్పాలను ఎన్ని గోనెలతో కప్పగలం, మన ప్రాచీనులు సదా ఆరోగ్యవంతమైన Sexజీవితాన్నిగడిపారు.మన పురుషార్థాలలో సెక్సు ఒకటి చట్టబద్ధం కాకపోయినా స్వభావసిద్ధమైన సెక్సు ఆచారాలను మనిషి పాటిసునే వుంటాడు. ఆమాత్రం సెక్సు సాహిత్యంలో ఉండక తప్పదు.

ప్రశ్న: సాహిత్యంలో సెక్సు అవాంఛనీయ పరిణామాలను తేదా?

సమా: చెడిపోయేవాడు సాహిత్యం చదివే చెడిపోడు మాటవరసకు ఆంధ్రదేశంలో లేచిపోయిన వాళ్ళంతా చలంగారి కథలే చదివి లేచిపోలేదు. కామోద్దీపనం ఎన్నడూ సాహిత్య ప్రయోజనం కాదు బూతుపుస్తకాలు చదువుకునేవాడు ఎన్నడూ సాహిత్యం జోలికిపోడు మన జానపద గీతాల్లో వున్నంత సెక్సు సమకాలిక సాహిత్యంలోలేదు వ్యక్తిగత జీవితాలలో చెప్పుసాహిత్యపు భూతద్దాల వలన రాదు సజీవ వ్యక్తుల అగ్గిపుల్లల వలననే కాలుతుంది సమర్థుని రచన అవాంఛనీయ పరిణామాలను తొలగింపగలుగుతేదు సాహిత్యంలోని సెక్సు Sublimation కు మూలమవుతుంది సిద్ధి చెందిన కామం అప్పుడప్పుడు తనే కలల్లో కరిగి పోయి విలక్షణమైన కళల్లో కరగిపోతుంది Dream psychology తెలియనివాడు సాహిత్యంలో Motivation అర్థంచేసుకోడు.

ప్రశ్న: ఆచారవంతులు సెక్సును గర్హించడంలో అర్థం ఏదామరి?

సమా: ఆ గర్హించడం నిజంగా ఒక కాంప్లెక్సు. నిజానికి వాళ్ళకు ఆచారంలేదు, మన తాంత్రికపద్ధతులలో వామాచారం దక్షిణాచారం అని వున్నాయి. వామాచారమంతా సెక్సు మన పూర్ణకుంభం, పూజలలో కలశం చివరకు శ్రీచక్రం అంతా సెక్సు సంకేతాలేనని ఆధునిక లోకాయతులు చెబుతారు మతంలో అన్ని సెక్సు సంకేతాలు ఉండగా లేనిది సాహిత్యంలో సెక్సు తన సముచిత స్థానంలో కూర్చుంటే ఆచారవంతులు ఎందుకు అభ్యంతరం పెట్టాలో తెలీదు ఒక రకంగా హరిజనులు దేవాలయాల్లోకి ప్రవేశించకూడదనే వాళ్ళు తమ పెళ్ళినాడు అరుంధతిని చూస్తున్నామన్న సంగతి మరచిపోయే వాళ్లే దేవీఉపాసన చేసేవాళ్ళు లలితా సహస్రనామాల్లోని సెక్సు ను అర్థంచేసుకుంటే మంచిది, మన మతంలో ఇంతసెక్సు వుంది కనుక మన సగటు జీవితాలన్నీ నిజంగా పవిత్ర జీవితాలు కాగలవు.

ప్రశ్న: మానసిక రుగ్మత నుంచి కళలు, ముఖ్యంగా సాహిత్యం పుట్టిందని ఒక వాదవుంది అది ఎంతవరకు సమంజసం

సమా: ఒక రకంగా ప్రతికవీ పిచ్చివాడే అమాటకు వస్తే ప్రతివేదాంతి పిచ్చివాడే రామకృష్ణపరమహంసకువున్న దివ్యోన్మాదం అందరికి వుండదు కవిసం రచన చేస్తున్నంత సేపు ఉన్మాది కాని వాడు కళాకారుడు కాలేడు ఈ రుగ్మత ఆరోగ్యవంతమైన రుగ్మత టీకాలమందు రోగంలో పుట్టిన క్రిములు అనారోగ్యం రాకుండా ఆపుతాయి. కవియొక్క రుగ్మత సంఘానికి ఆరోగ్యం.

దృఢమైన ఉత్తమ నిర్మాణానికి ఎన్నుకోవలసినది!

"దుర్గాబ్రాండ్ పోర్ట్‌లాండ్ సిమెంట్"

★

-: ఆంధ్రా సిమెంట్ కంపెనీ లిమిటెడ్ వారి ఉత్పత్తి :-

* * *

రిజిస్టర్డ్ ఆఫీసు:
"రామకృష్ణబిల్డింగ్స్"
నెం: 38, మౌంట్ రోడ్,
మద్రాస్-6

ఫ్యాక్టరీ:
విజయవాడ